AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.29/ఎస్.పి/తెలంగాణ తేది: **05-10-2020**

జిల్లా అధ్యక్షులు / కార్యనిర్వాహక అధ్యక్షులకు

ఆత్మీయ సాయిరాం!

## శ్రీ సత్యసాయి గ్రామసేవా మహాయజ్ఞం - తపోవనము పారాయణము

భగవాన్ బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో చేపట్టిన శ్రీ సత్యసాయి గ్రామ సేవా మహాయజ్ఞంలో వివిధ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతో ఎన్నో గ్రామాలలో, వాడలలో, కాలనీలలో అవతారమూర్తి దివ్య వైభవాన్ని, దివ్య ప్రేమను అందించి ఆనందముగా కార్యక్రమములను నిర్వహించుకున్నాము.

కరోన మహమ్మారి వ్యాప్తిని దృష్టిలో పెట్టుకొని, కొంత విరామం అనంతరం మరల ఆ ప్రేమమూర్తి శ్రీ సత్యసాయి భగవానుని 95వ దివ్య అవతరణ వేడుకలను పురస్కరించుకుని, ఆ కరుణామూర్తి అవ్యాజ ప్రేమను కొనసాగించే దిశగా మనందరం పునరంకితులమయ్యే సదవకాశం లభించింది.

ఈ సదుద్దేశ్యముతో ఈనెల అనగా అక్టోబర్ **29** గురువారం నుండి మొదలుకొని నవంబర్ **4**, బుధవారం వరకు "తపోవనము భగవాన్ శ్రీ సత్యసాయి సచ్చరిత్ర నిత్య పారాయణ గ్రంథము" పారాయణం చేయుటకు రాష్ట్రంలోని అన్ని **GSMY** గ్రామాలలో/కాలనీలలో కోవిడ్ కు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఈ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాన్ని చేపట్టుటకు సంకల్పించనైనది.

- రెండవ పేజీ

కావున ఇట్టి మహద్భాగ్యాన్ని స్వామివారి పాదాలచెంత సమర్పించుకొని తద్వారా శ్రీవారి అపార అనుగ్రహ ప్రేమాశీస్సులు పొంది ఈ గ్రామసేవా మహాయజ్ఞం ద్వారా ప్రేమమయమైన హృదయాన్ని త్యాగమయంగామార్చుకొని యోగమయంలో చేరిపోదాం.

కావున ఇట్టి కార్యక్రమాన్ని రాష్ట్రమంతట చేపట్టవలసిందిగా జిల్లా అధ్యక్షులను-కార్య నిర్వాహక అధ్యక్షులను /సమితి కన్వీనర్లను కోరుచున్నాను.

**Note:-** ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు, పారాయణము చేయు విధానము, తపోవన పారాయణ పుస్తకాల పంపిణీ తదితర విషయాలను GSMYరాష్ట్ర సమన్వయకర్తలు త్వరలో మీకు తెలియపరుస్తారు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్